ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం..

- అధికారంలోకి రాగానే పామాయిల్‌కు గిట్టుబాటు ధర తెస్తాం
- బూత్ కమిటీల సమావేశంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి


దమ్మపేట: సమావేశంలో మాట్లాడుతున్న పొంగులేటి, పక్కన జారె ఆదినారాయణ

దమ్మపేట: తెలంగాణ ప్రజల ఆశీస్సులతో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం, సుపరిపాలనను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మండల కేంద్రమైన దమ్మపేటలో శనివారం అశ్వారావుపేట నియోజకవర్గస్థాయి బూత్ కమిటీల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు పాల్గొని అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణను గెలిపించాలని కోరారు. తొలుత పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జారే ఆదినారాయణ గెలుపే ప్రధానంగా పార్టీ శ్రేణులు అవిశ్రాంతంగా కృషి చేయాలని సూచించారు. ఏ ఒక్క ఓటునూ నిర్లక్ష్యం చేయొద్దని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను గడపగడపకూ తీసుకెళ్లాలని తెలిపారు. కాగా, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి తాను సమష్టిగా ఉమ్మడి జిల్లాలోని అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. అధికారంలోకి రాగానే పామాయిల్ పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి జారె ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం, అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేస్తే తన విజయం సులువవుతుందని తెలిపారు. అనంతరం తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడారు. నాయకులు జూపల్లి రమేష్, రావు గంగాధరరావు, అలపాటి ప్రసాద్, బత్తుల అంజి, భోజ్యానాయక్, పర్సా వెంకట్, చిన్నశెట్టి యుగంధర్, కే.వీ.సత్యనారాయణ, చామర్తి గోపిశాస్త్రి, ప్రసాద్, రావు రవిశంకర్, సాయిల నర్సీ, రాధకృష్ణ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..


ప్రచారంలో మాట్లాడుతున్న రేగా కాంతారావు

గుండాల: గత పదేళ్లుగా తెలంగాణా రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్‌కు మరో సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్, పినపాక నియేజక వర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గుండాల, ఆళ్లపల్లి మండలంలో శనివారం గతంలో జరిగిన అభివృద్ధిని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తూ, రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటల పాటు కరెంటు ఉచితంగా అందిస్తుంటే రేవంత్ రెడ్డి వ్యవసాయానికి 3 గంటలే సరిపోతుందని మాట్లాడడం విడ్డూరమన్నారు. రోడ్లు, వంతెనలు నిర్మించి ప్రయాణ మార్గం సులభతరం చేసింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. కారుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం భాస్కర్, రవీందర్, మోకాళ్ల వీరస్వామి, సయ్యద్ అజ్జు, సుధాకర్, నిట్టా రాములు, గడ్డం రమేష్, టి.రాము, లలిత, కౌసల్య, సమ్మక్క, భూక్యా శ్రీను పాల్గొన్నారు.

సారపాకలో విస్తృత ప్రచారం..

బూర్గంపాడు: సారపాకలో బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా సాగుతోంది. సారపాకలో బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తు ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ప్రచార కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాస్, బాలి శ్రీహరి, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేగాను గెలిపించాలి

మణుగూరురూరల్: ఈ నెల 30వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ పినపాక అసెంబ్లీ అభ్యర్థి రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నియోజకవర్గ కార్మిక సంఘాల అధ్యక్షుడు కత్తిరాము ఓటీ వర్కర్లను, అసంఘటిత రంగ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం బీఆర్‌టీయూ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రేగా కాంతారావు పినపాక నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశారన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ కార్మిక సంఘాల మాజీ మండల అధ్యక్షులు ఎస్‌కె మౌలానా, సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు పాయం నరసింహారావు, గంగపురి నారాయణ, ఓబి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తురక రామకోటి, కోశాధికారి గడదేసి మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పాయంకు పలువురి మద్దతు


బీజేపీ నేత రవీందర్, నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు

మణుగూరుటౌన్: కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకు మద్దతునిస్తున్న స్థానిక టీడీపీ నాయకులు ప్రకటించారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమైన నాయకులు.. వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతిరావు, గల్లా నాగభూషయ్య, సమితిసింగారం సర్పంచ్ భారతిలు మాట్లాడారు.

మృతుడికి నివాళులు

అశ్వాపురం: రాహుల్‌గాంధీ రోడ్‌షోకు వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సోడె వెంకటేశ్వర్లు మృతదేహాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు శనివారం జగ్గారంలో సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఇదే ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను ఇంటింటికి వెళ్లి పరామర్శించారు. అధైర్యపడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు బట్టా విజయగాంధీ, సీపీఐ నాయకుడు అయోధ్య, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేరికలు..

మణుగూరుటౌన్: కాంగ్రెస్ పార్టీ స్థానిక కార్యాలయంలో, పాయం నివాసం వద్ద బీజేపీ నియోజకవర్గ ముఖ్య నాయకులు, బీఆర్‌ఎస్ సర్పంచ్‌తో పాటు పలు కుటుంబాలు కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పినపాక నియోజకవర్గ బీజేపీ ఓబీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యుడు మెరుగు రవీందర్, పున్నం కుమార్, పున్నం రవి, సీతారాంపురం సర్పంచ్ నాలి మహేశ్, భూపాలపట్నం ఉప సర్పంచ్ నిట్టా వెంకటేశ్వర్లుతో పలు కుటుంబాల వారు ఉన్నాయి.

ట్రస్ట్ వార్షికోత్సవం

బూర్గంపాడు: మోరంపల్లిబంజరలో శనివారం నేస్తం ట్రస్ట్ 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే ట్రస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు చింతా అంకిరెడ్డి, ఇండ్ల వెంకటరాజేష్, సంకా సురేష్, బత్తుల రామకొండారెడ్డి, పేరం రామిరెడ్డి, ఆవుల నాగార్జున, దుగ్గిరెడ్డి బాలనారాయణరెడ్డి, బత్తుల కోటేశ్వరి, బత్తుల మల్లీశ్వరి, పేరం అరుణ, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

తలకొరివి పెట్టిన కూతురు

గుండాల: కుమారులు లేని ఓ తండ్రికి కన్న కూతురే తల కొరివి పెట్టిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన బత్తిని శ్రీను(45) గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. భార్య, ఇద్దరు కుర్తెలు ఉండగా శనివారం అంత్యక్రియలను పెద్ద కూతురు మౌనిక నిర్వహించింది.

దోమల మందు పిచికారీ

మణుగూరురూరల్: మండల పరిధిలోని ఆదివాసీ గిరిజన గ్రామమైన బుగ్గలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా దోమల మందు పిచికారీ చేశారు. ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమెష్, రవి, కౌసల్య, మీనా పాల్గొన్నారు.

పార్టీల విస్తృత ప్రచారం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీ, భూపతి రావు కాలనీ, శాంతినగర్, మెడికల్ కాలనీ ప్రాంతాల్లో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృతంగా పర్యటించారు. అభివృద్ధికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, ఎంబి.నర్సారెడ్డి, మర్లపాటి రేణుక తదితరులు పాల్గొన్నారు. కాగా.. కారం పుల్లయ్య ప్రచార ఖర్చులకు గాను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రూ.20,000లను విరాళంగా శనివారం అందించింది. కార్యక్రమంలో ఐలు జిల్లా అధ్యక్షుడు యం.వీ ప్రసాదరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పాయం రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: అశ్వారావుపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు కోరారు. మండలంలోని పలుజీపీల్లోని గ్రామాల్లో జెడ్పీటీసీ సున్నం నాగమణి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ నాయయకురాలు ఒగ్గెల పూజ, సోయం వీరభద్రంలతో కలసి శనివారం విస్తృతంగా పర్యటించి ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, దమ్మపేట జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ శనగపాటి మెహరమణి, సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట నియోజకవర్గ సీపీఎం అభ్యర్థి పిట్టల అర్జున్ గెలుపు కోరుతూ.. మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు ఆధ్వర్యంలో మండల పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు జ్యోతి, అభ్యర్థి పిట్టల అర్జున్, జిల్లాకమిటీ సభ్యుడు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: టార్చ్ లైట్ గుర్తుపై ఓటు వేసి ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రవ్వ భద్రమ్మను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. మండల కోఆర్డినేటర్స్ జిలకర చంటి, క్రాంతి, వినోద్, వెంకట్, రవి తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా అభ్యర్థి కల్లూరి కిషోర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా నాయకులు కంగాల కల్లయ్య కోరారు. ఈ మేరకు పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ వాసం బుచ్చిరాజు, సర్పంచ్‌లు కంగాల భూలక్ష్మి, గొంది లక్ష్మణ్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మొద్దు..

చర్ల: ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య రోడ్‌షో నిర్వహించారు. పలు చోట్ల సమావేశాలు ఏర్పాటు చేశారు. మాట్లాడుతూ.. కేసీఆర్ మాయ మాటలతో ప్రజలను మరోమారు మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని విమర్శించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరావు, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాదరావు, డీసీఎంఎల్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇర్పా శాంత, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సౌకర్యాలు కల్పించాలి

ములకలపల్లి: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అసౌకర్యం కలుగకుండా చూడాలని అశ్వారావుపేట నియోజకవర్గ నోడల్ అధికారి ఎస్.రామం అధికారులను ఆదేశించారు. శనివారం మండలపరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను ఆయన సందర్శించారు. అనంతరం స్థానిక తహసీల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. తహసీల్దార్ పుల్లయ్య, ఎంపీడీఓ శ్రీను, ఎంపీఓ లక్ష్మయ్య, సూపర్‌వైజర్లు, జీపీ కార్యదర్శులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ

అశ్వాపురం: మండల కేంద్రంలోని గౌతమీనగర్ కాలనీలో పలు పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు శనివారం తహసీల్దార్ స్వర్ణలత ఓటరు స్లిప్పులు పంపిణీ చేశారు. అనంతరం ఆమె గౌతమీనగర్ కాలనీలోని అణుశక్తి కేంద్రీయ విద్యాలయంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఏఈ చక్రధరాచారి, రాజేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'తొలిమెట్టు'తో వృద్ధి

మణుగూరురూరల్: విద్యార్థుల సామాజిక అభివృద్ధికి తొలిమెట్టు కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో తొలిమెట్టు కార్యక్రమం ఏర్పాటు చేసి సామాజిక సేవా అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ కోర్డినేటర్ శ్రీనివాస్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపల్ జూపూడి అనిల్‌కుమార్, అధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ అబ్దుల్ కరీం, డాక్టర్ అనురాధ, డాక్టర్ రమేష్‌బాబు, డాక్టర్ పి.భాస్కరరావు, సాంబమూర్తి, నాగిరెడ్డి, జబ్బార్, సతీష్, స్రవంతి, సువర్ణ పాల్గొన్నారు.

కొండరెడ్లకు వైద్య శిబిరం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గోగులపూడి గ్రామంలోని కొండరెడ్లకు శనివారం గుమ్మడవల్లి పీహెచ్‌సీ, భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. 86 మందికి ఆరోగ్య పరీక్షలతోపాటు అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి టీహబ్‌కు నమూనాలను పంపించారు. నివేదికలు రాగానే ప్రత్యేక హెల్త్ ప్రొఫైల్ కార్డులను అందిస్తామని వైద్యాధికారి మధులిక తెలిపారు.

బీజేపీని ఓడించాలి

చర్ల: ఎన్నికలలో మతోన్మాద బీజేపీని, నిరంకుశ బీఆర్‌ఎస్, ఎంఐఎం పార్టీలను ఓడించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ జిల్లా నాయకులు కెచ్చెల రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం చర్లలోని డీవీకే భవన్‌లో ఈ మేరకు ఆయన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

కేటీఆర్ రోడ్ షో స్థల పరిశీలన


అంబేడ్కర్ సెంటర్‌లో స్ట్రీట్ కార్నర్ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్, డీఎస్పీ

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేడు పర్యటించనున్న నేపథ్యంలో శనివారం భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్, మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావుతో కలిసి అంబేడ్కర్ సెంటర్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్, రోడ్ షో స్థలాన్ని పరిశీలించారు.

పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు అంతరాయం కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై స్థానిక పోలీసులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు రెడ్డి, ఎస్సైలు మధుప్రసాద్, పీవీఎన్ రావు, ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

అశ్వాపురం: మండల పరిధిలోని నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ఎనిమిది ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. మొండికుంట, మల్లెలమడుగు, నెల్లిపాక, రామచంద్రాపురం, తుమ్మలచెరువు, బీజీకొత్తూరు, చింతిర్యాల, ఆనందాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వరి ధాన్యం కోసిన తర్వాత 17 తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టి పాడీక్లీనర్ ద్వారా శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ.2,203, సాధారణ రకం ధాన్యం రూ.2,183గా ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

పశు గ్రాసం అందజేత

భద్రాచలంఅర్బన్: పాల్వంచలోని గోశాలకు భద్రాచలం నుంచి రాజేశ్వరరావు వసూళ్లు చేసిన చందా రూ.22వేలతో శనివారం రెండు ట్రాక్టర్ల ఎండు గడ్డి వితరణగా అందజేశారు. మూగ జీవాలకు సేవ చేయడంతో ఎంతో అదృష్టమని రాజేశ్వరరావు వెల్లడించారు.

బీమా చెక్కు అందజేత

చర్ల: మండల కేంద్రంలోని ఓ కుటుంబానికి ఎల్‌ఐసీ బీమా చెక్కును తహసీల్దార్ శనివారం అందజేశారు. ఎల్ఐసీలో లైఫ్ ఇన్సురెన్స్ పాలసీదారు బెల్లంకొండ తిరుపతమ్మ ఇటీవల డెంగీ జ్వరంతో మృతి చెందింది. నామినీగా ఉన్న ఆమె కుమారుడు బెల్లంకొండ సత్యనారాయణకు బీమా సొమ్ము రూ.5,37,458లు చెక్కు రూపంలో మంజూరు కాగా.. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వాటిని ఎల్‌ఐసీ ఏజెంట్ ప్రభాకర్ సారథ్యంలో డిప్యూటీ తహసీల్దార్ చేతుల మీదుగా అందజేశారు.

బాలాజీ వేంకటేశ్వర స్వామి కల్యాణం

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీబాలాజీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణాన్ని శనివారం వైభవంగా జరిపించారు. స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకం, అర్చనలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు ప్రసాదాచార్యులు స్వామి వారి కల్యాణాన్ని వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా జరిపించారు. భక్తులు స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. ఆపై తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామి వారి కల్యాణంలో ఆలయ మేనేజర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి


కరకగూడెం: ఫ్లాగ్ మార్చ్‌లో మాట్లాడుతున్న సీఐ శివ ప్రసాద్

అశ్వాపురం: మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న గిరిజనులు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మణుగూరు డీఎస్పీ రాఘవేందర్‌రావు సూచించారు. మండల పరిధిలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లోని మారుమూల గిరిజన గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ శనివారం సందర్శించారు. గొందిగూడెం, తుమ్మలచెరువు, వెంకటాపురం గ్రామ పంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాలను డీఎస్పీ రాఘవేందర్‌రావు పరిశీలించారు. పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల గిరిజనులు ఎటువంటి అపోహలకు గురికావద్దని, ఏ రాజకీయ పార్టీ నాయకుల ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. శాంతియుతమైన స్వేచ్ఛాయుత వాతావరణంలో మీ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు డయల్ చేస్తే పది నిమిషాల్లో పోలీస్ సిబ్బంది మీ వద్దకు వస్తారన్నారు. కార్యక్రమంలో అశ్వాపురం సీఐ జి.రవీందర్, ఎస్సైలు సురేష్, తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల్లో ఆత్మవిశ్వాసం కోసమే ఫ్లాగ్ మార్చ్

కరకగూడెం: మండల కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర సాయుధ బలగాలతో శనివారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడూళ్ళ బయ్యారం సీఐ శివ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు ఈ ఫ్లాగ్ నిర్వహించామని తెలిపారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై రాజారాం, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.